ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 13 | మార్చి | 2025 | పేజీలు: 5


ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో

## బీజేపీ బీఆర్ఎస్ విఫలం

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఉనికి కాపాడుకోవడానికి
మీడియా ముందు పాకలాడు తున్న బిజెపి,బిఆర్ఎస్ నేతలు
పది సంవత్సరాలు అధికారంలో ఉండి
ప్రజా సమస్యలపై కేంద్రంను నిలదీయని జోగు రామన్న
బీజేపీ ఎల్పీ ఉప నేతగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే విఫలం

4

# అక్రమ అరెస్టులు చేస్తే ఫారెస్ట్ అధికారులపై తిరుగుబాటు తప్పదు

**తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్**
**అన్యాయంగా అరెస్టు చేసిన వారిని వెంటనే బేసిరతుగా విడుదల చేయాలి**
**లేకుంటే ఆసిఫాబాద్ ఫారెస్ట్ జిల్లా కార్యాలయం ముట్టడిస్తాం**



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 12, (ప్రజా జ్యోతి)** అటవీ ప్రాంతంలో నివసిస్తున్న అమాయక ఆదివాసి గిరిజను లను అటవీ అధికారులు అ న్యాయంగా,అక్రమంగా అరెస్టు చేస్తే తిరుగుబాటు తప్పదని ఆ దివాసి హక్కుల పోరాట సమి తి (తుడుందెబ్బ) రాష్ట్ర కో క న్వీనర్ గోడం గణేష్ హెచ్చరిం చారు. అటవీ అధికారులు ఆ దివాసీ చట్టాలను,హక్కులను కాలరాస్తు ఆదివాసీలకు వ్యతి రేకంగా పోవడం ఏ మాత్రం స బబు కాదని అన్నారు. నిజ ని ర్ధారణ చేయకుండా అమా య క కొలం ఆదివాసి ప్రజలను అ క్రమంగా

..మిగతా 2లో

## పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవ



జైనూర్ మార్చ్ 12 (ప్రజా జ్యోతి) పోలీసులు మీకోసం కార్యక్రమం లో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో పోలీస్ ఆధ్వర్యంలో ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు ను జైనూర్ పోలీస్ స్టేషన్ వద్ద గల మైదానం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు పోలీసులు ఎల్లపుడూ అందుబాటులో ఉంటారని జైనూర్

..మిగతా 5లో



వ్యవసాయ కనెక్షన్‌లకు

## నాణ్యమైన విద్యుత్ అందించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 12, (ప్రజా జ్యోతి)** వ్యవసాయ కనెక్షన్లకు నాణ్య మైన విద్యుత్ ను అందించి రైతులకు బాసటగా నిలవాలని ఆదిలాబాద్

..మిగతా 2లో




# బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

**బోథ్, మార్చి 12 (ప్రజా జ్యోతి)** అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బోథ్ సోనాల మండలాల బిఆర్ఎస్ నాయకులను బుధవారం ముందస్తుగా అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బారాస నాయకులు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశానుసారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరే సమయంలో బోథ్ పోలీసులు అరెస్టు చేయడం సరైనది కాదని నాయకులు అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగే వారిపైన ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని భవిష్యత్తులో ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ బోథ్ మండల కన్వీనర్ దామెర నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ సోలంకి రుక్మాన్ సింగ్, బోథ్ మండల మాజీ సర్పంచ్ గొర్ల సురేందర్ యాదవ్, సోనాల బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మునేశ్వర్ సోమన్న ఉన్నారు.



# ఉపాధి హామీ పథకం కూలీలపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి దౌర్జన్యం

**కాగజ్ నగర్ రూరల్: మార్చి12 (ప్రజాజ్యోతి)** కాగజ్ నగర్ మండలం ఎన్జీవోస్ కాలనీ గ్రామ పంచాయితీ లోని దరిగాం ప్రాంతంలో పనిచేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల పై మరియు ఉపాధి హామీ కూలీలతో పని చేపిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ పై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి దౌర్జన్యంతో దుర్భాషలాడుతూ వారిని భయ భ్రాంతులకు గురిచేసి కూలీలు వచ్చిన వాహనము యొక్క తాళాలను బలవంతంగా వారి చేతుల నుంచి లాక్కొని చేసే పని చెయ్యకూడదు అని అందరిని బేదిరంచాడని అంటూ వాపోయారు అనంతరం జరిగిన విషయం పై ఉపాధి హామీ కూలీలు ఎం.పి.డి.ఓ రమేష్ కి ఫోన్ ద్వారా తెలియచేయగా తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన విషయం పై ఆరా తీసి కూలీలు అందరితో కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పై పిర్యాదు చేశారు.

## వర్గీకరణ తర్వాతనే గ్రూప్ వన్ టూ త్రీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్

# ఉద్యోగాల నియామకం చేపట్టాలి

### ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా పల్లి నవీన్ మాదిగ

**నార్నూర్ మార్చ్ 12(ప్రజా జ్యోతి )** ఎస్సీ వర్గీకరణ లోపాలను సవరించాలని షెడ్యూల్ కులాలను ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాలని మాంగ్ కులస్తులను బి గ్రూప్లో చేర్చాలని ప్రధాన డిమాండ్తో ఈరోజు నార్నూర్ మండల కేంద్రంలో గౌరవ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు నిరసన దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ మండల అధ్యక్షులు కాంలే సుదర్శన్ చిప్పకుర్తి విజయ్ కామ్లే హనుమంత్ జిల్లా పెల్లి కిరణ్ రాజ్ పంగే రాజు మైలారం బాలాజీ బట్లడే మారుతి రాజ్పంగే బలిరాం కాంలె నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులు చేస్తే ఫారెస్ట్ అధికారులపై

# తిరుగుబాటు తప్పదు

మొదటి పేజీ తరువాయి...

అరెస్టు చేయడాన్ని తీ వ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. టైగర్ జోన్ పేరిట ఆది వాసి గ్రామాలను తర లించే కు ట్రలు ఇకనైనా అపాలని, లే కుంటే ఆదివాసుల ప్రతాపం ఫారెస్ట్ అధికారులు చూస్తారని హెచ్చరించారు. కొమురం భీం కాలనీలో బుధవారం తు డుం దెబ్బ ముఖ్య నాయకుల స మావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తుడుందెబ్బ రా ష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారు ల పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తి హెచ్చరిక జారీ చేశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని రింగారిట్ గ్రా మంలో గత వారం రోజుల కిం దట అదే గ్రామానికి చెందిన గ్రా మ పటేల్ కోవ జంగు, కోవ రా ములను చెట్లు నరికారు అనే నేపంతో అక్రమంగా అరెస్ట్ చేశారు అని అన్నారు. అమా యక ఆది వాసిలను అటవీశా ఖ అధికారులు తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం దేశరత్తుగా వెం టనే విడుదల చేయాలని, వారి పై పెట్టిన ఆక్రమ కేసులను వెం టనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అటవీ శాఖ అధికారు ల ఆగడాలు మిన్నంటిపోతు న్నాయని, అమాయక ఆది వా సులను టార్గెట్ చేసి, టైగర్ జో న్, ఓపెన్ కాస్ట్ ల పేరిట ఆది వాసి గ్రామాలను తరలించే కు ట్ర చేస్తున్నారని అన్నారు. ఇ టు వంటి చర్యలకు పోతే అది వాసులు ఊరుకోరని,అడవి నే నమ్ముకొని బతికే వాళ్ళు అడ వి నాశనం చేసే పని ఎప్పుడు కూడా చేయరని, కానీ కోవ రా ము, కోవ జంగు అనే కోలం ఆ ది వాసుల ది ముమ్మాటికీ అక్ర మ అరెస్టు అని అన్నారు. నిన్న టి రోజున తుడుందేబ్బ నాయ కులు వెళ్లి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి సందర్శించగా అక్కడ ఎటువంటి అడవిని, చెట్లను నరికేసిన ఆనవాళ్లు కూడా లేవని, కేవలం మేకల, గొర్రెల, కాపరులు కొట్టిన పొద ల్లు ఉన్నాయని, దానికి బీట్, సేక్షన్ అధికారులు, డిఎఫ్ఓ ద గ్గర వెళ్ళి మాట్లాడి పం పుతా మని మాయ మాటలు చెప్పి తీసు కెళ్ళి వారిని అన్యాయం గా అరెస్టు చేసుకొని జైలు కి పంపారని, ఇది హేయమైన చర్యగా భావిస్తూ తీవ్రంగా ఖం డిస్తున్నామని తెలిపారు. వా రిని వెంటనే విడుదల చేయ కుంటే మాత్రం అతి త్వరలోనే జిల్లా అటవీ శాఖ కార్యాలయాన్ని ఆదివాసి ప్రజలతో ముట్టడి చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో తు డుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గో డం గణేష్ తో పాటు జిల్లా ప్ర ధాన కార్యదర్శి వెట్టి మనోజ్, గోడం రేణుక ఆదివాసి మహి ళా సంఘం జిల్లా అధ్యక్షురా లు, ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు, సోయం లలిత అదిలాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షురాలు, పుష్నక్ నాగ రా వ్, గెడం గణేష్, గేడం అనంద రావు, వెట్టి పార్వతి బాయి, గ్రా మ పెద్దలు పాల్గొన్నారు.

# వ్యవసాయ కనెక్షన్‌లకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

మొదటి పేజీ తరువాయి...



జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా విద్యుత్ అధికారులకు సూచించారు. అదిలాబాద్ రూ రల్ అడ్డగుట్టా పంప్ హౌస్, తాంసి మండలం లోని 33/ 1 1 కేవి సబ్ స్టేషన్, హాస్నాపూ ర్ లోని జొన్న పంటను జిల్లా క లెక్టర్ రాజర్షి షాపరిశీలించారు. సి ఈ కన్స్ట్రక్షన్, జె.ఆర్. చ వాన్, డి.ఈ. హరికృష్ణ, తాంసి మండలంలో గల 33/11 కెవి సబ్టేషన్ ను పరిశీలించారు. సబ్ స్టేషన్ పైన విద్యుత్ భా రం, విద్యుత్ సరఫరాలో నా ణ్యత , విద్యుత్ అంతరాయం గురించి అడిగి తెలుసుకున్నా రు. రాబోయే రోజుల్లో గృహ, వ్యవసాయ కనెక్షన్ల కు నాణ్యమైన విద్యుత్ అందించాలనీ సూచించారు.రైతులు సాగు చే స్తున్న జొన్న పంటను కలెక్టర్ బుదవారం పరిశీలించి, పంట లకు సాగు నీరు అందక ఎండి పోతున్న తీరును, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబా టులో ఉంది అన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపా రు. సాగు నీటి ఎద్దడి కారణం గా పంటల స్థితిగతులను రైతు ల అభిప్రాయాలను, కారణాల ను తెలుసుకొనుటకు తాంసీ మండలంలో క్షేత్ర సందర్శన ని మిత్తం నేపథ్యం లో హాస్నాపూ ర్ గ్రామానికి చెందిన దర్శనాల రవి కిరణ్ సాగు చేస్తున్న సు మారు 5 ఎకరాల లోని జొన్న, అర ఎకరంలో కూరగాయల పంటలను పరిశీలించారు. బో రు బావి ద్వారా సాగు చేస్తున్న ఈ జొన్న పంటలో నీటి ఎద్దడి కారణంగా పంట కొంత బాగం ఎండి పోతున్నట్లు రైతు కలెక్టర్ కు వివరించారు. నీటి ఎద్దడితో పాటు కరెంటు కోతల కారణం గా జొన్న పంట అంతటికి సరై న సమయంలో సాగు నీరు అం దజేయలేక పోతున్నట్లు రైతు తెలిపాడు. కనీసం కొంత పంట నైనా రక్షించుకొనుట కై కౌలుకు చేస్తున్న సుమారు 2 ఎకరాల లోని జొన్న పంటను వదిలేసి, మిగతా సుమారు 3 ఎకరాల లో తన సొంత పొలంలో గల జొన్న పంటకు నీరు అందజేసి కా పాడుకుంటానని రైతు తెల పారు. బోరు బావుల్లో నీటి ఎ ద్దడిని గుర్తించిన రైతుల క్షేత్రా ల లో గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా రీచార్జ్ స్ట్రక్చర్ ని ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. కరెంటు కో తలు లేకుండా నాణ్యమైన వి ద్యుత్తు రైతులకు అందజే య వలిసిందిగా ఏఈ ని కలెక్టర్ ఆ దేశించారు. అంతే కాకుండా, చుట్టు పక్కల గల రైతులతో కూడా సాగు నీటి ఎద్దడి గురిం చి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఎస్ సి ఈఈ చౌహాన్, ఇరిగేషన్ , మిషన్ భ గీరథ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఎంఆర్ ఓ, ఎంపిడిఓ, ఏ.ఈ.ఓ, రైతులు తది తరులు ఉన్నారు.

## స్వర్గీయ జాధవ్ సకారం కుటుంబాన్ని పరామర్శించి

# శ్రద్ధాంజలి ఘటించిన రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు

**ఆ పేద కుటుంబానికి 8000/- వేల రూపాయలు ఆర్థిక భరోసా అందజేత సామాజిక సేవ కోసమే రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలాని**



**లింగాపూర్ మార్చి 12 (ప్రజా జ్యోతి)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ జాధవ్ సకారం నాయక్ (65) గత కొద్ది రోజుల క్రితం స్వర్గస్థులైనారు. బుధవారం దశదిన పెద్దకర్మ (తేర్వి) కార్యక్రమంలో రెహమాన్ ఫౌండేషన్ మండల ఇంచార్జి జాటోత్ దవిత్ కుమార్ బృందం సభ్యులు పాల్గొని చిత్ర పటానికి నివాళి అర్పించారు. రెహమాన్ ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ సహకారంతో ఫౌండేషన్ లింగాపూర్ మండల ఇంచార్జి సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ ద్వారా మృతుని సతీమణి రత్తిబాయి, పెద్ద కుమారులు జాధవ్ దేవిదాష్, సత్యపాల్ కి 8000/- వేల రూపాయలు నగదును అందిజేశారు. మృతుని ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుతూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రతి పేద కుటుంబాలకు రెహమాన్ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ సంతోష్, జాధవ్ మారుతీ, దవనే విశ్వకాంత్, రాథోడ్ కిషన్, రాథోడ్ ధర్మేందర్, రాథోడ్ నరేందర్ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

# ద్విచక్ర వాహనం డిక్కీలో గంజాయి

## స్కూటీ సీజ్, నిందితుడు అరేస్ట్



**మావల మార్చి 12, (ప్రజా జ్యోతి)** మావాల పోలీసులు వాహనాల తనకి చేసే సమయంలో ఆదిలాబాద్ లోని పట్టల్ వాడ కు చెందిన కటరే వెంకట్ యా క్టివా స్కూటీ లో 176 గ్రాముల గంజాయి పట్టుబడింది. నింది తుడి దగ్గర నుండి ఒక కార్బన్ కంపెనీ మొబైల్ ఫోన్, యాక్టి వా స్కూటీని పలువురు పంచు ల సమక్షంలో సీజ్ చేశారు. ఈ మేరకు అదిలాబాద్ రూరల్ సీఐ ఫనింధర్ నిందితుడిని రిమాండ్ కు తరలించారు. ఎవరైనా గంజాయి తరలించడం గానీ అమ్మడం కానీ చేయ డం జరిగితే వారిపై కఠిన చర్య లు తీసుకోవడం జరగుతుంది అని తెలిపారు.



## గ్రూప్-2లో

# ర్యాంక్ సాధించిన బొడ్డు తిరుపతి

**మందమర్రి, మార్చి 12 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీకి చెందిన మాజీ గని కార్మికుడు బొడ్డు భూమయ్య పోషక్క దంపతుల కుమారుడు బొడ్డు తిరుపతి మంగళవారం వెలువడిన గ్రూప్-2 ఫలితాల్లో 77వ ర్యాంకు సాధించారు. తిరుపతి గతంలో సింగరేణిలో నిర్వహించిన %జీవీజు% పరీక్షలలో రెండవ ర్యాంకు సాధించి సింగరేణిలో కొద్దికాలం పాటు %జీవీజు%గా విధులు నిర్వహించారు. అనంతరం గ్రూప్ 4లో మంచి ర్యాంకు సాధించి ప్రస్తుతం క్యాతనపల్లి మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా మంగళవారం ప్రకటించిన గ్రూప్ టూ ఫలితాలలో 77వ ర్యాంకు రావడంతో తిరుపతి తల్లిదండ్రులు ఇతర కుటుంబ సభ్యులు మిత్రులు పట్టణ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా

# పడిగేల భూమన్న నియామకం






### వైస్ చేర్మెన్‌గా అబ్దుల్ మజీద్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 12, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని ఖానాపూర్ మార్కెట్ కమిటీ పాలక వర్గంని నియమిస్తూ ప్ర భుత్వం బుధవారం ఉత్తర్వు లు జారిచేసింది. ఛైర్మెన్ గా కడెం మండలం బెల్లల్ గ్రామా నికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పడిగేల భూమన్న ను నియమించారు. వైస్ చేర్మె న్ గా ఖానాపూర్ కు చెందిన అబ్దుల్ మజీద్ ను నియమిం చారు.వీరితో పాటు మరో 16 మందిని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గా నియమించారు. డైరెక్టర్లు గా నియమితులైన వారిలో నాగవత్ పుల్యానా యక్, సోమరెడ్డి నారాయణ రెడ్డి,దాతుర్క గంగాధర్,సాగి అశోక్ రావు,దండుగుల యా దగిరి,తోకల మహేందర్, ఊరే జలజ, అద్వాలా చిన్న రాజ న్న, లక్కవత్తుల నారాయణ, తొడసం విట్టల్, గంప దయాక ర్, కట్కమ్ శేఖరయ్య,తో పా టు మండల ప్యాక్ చేర్మెన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్,ఖానాపూర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి సభ్యులుగా ఉన్నారు.



# సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపు మాపాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**జైనథ్ సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**

**పి ప్పర్ వాడ,పెన్ గంగా, బోర జ్ చెక్పోస్టుల పరిశీలన**

**సుప్రసిద్ధ జైనథ్ లక్ష్మీనారాయ ణ ఆలయం లో ప్రత్యేక పూజా**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 12, (ప్రజా జ్యోతి)** మహారాష్ట్ర సరిహద్దుల్లో అ సాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హజాన్ ఐపీఎస్ ఆదేశించారు. జిల్లాకు నూతనంగా విచ్చిన ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్ తనదైన శైలిలో జిల్లాలో ఆకస్మిక పర్యటనలతో పోలీసు యంత్రాంగం చేస్తున్న విధుల ను పరిశీలిస్తున్నారు. ఈ సంద ర్భంగా బుధవారం జైనథ్ పోలీ స్ స్టేషన్, అదేవిధంగా సర్కిల్ కార్యాలయాన్ని సంద ర్శించా రు. సిబ్బంది చేస్తున్న విధుల ను, పోలీస్ స్టేషన్ పరిసరాల ను పరిశీలించారు. వివిధ కేసు ల్లో లభ్యమైన వాహనాల పై సి బ్బందిని ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలు, మ హారాష్ట్ర సరిహద్దుతో ఉన్న పో లీస్ స్టేషన్ ల వివరాలు, నమో దయితున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా స్టేషన్ ఆవరణలో ఒక మొక్క నాటారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎల్లప్పుడు అందుబా టులో ఉంటూ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిం చాలని తెలియజేశారు. రిసెప్ష న్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రికార్డు లు, స్టేషన్ రికార్డులను, లాక ప్, రైటర్, సాంకేతిక నిపుణుల కార్యాలయాన్ని పరిశీలించి సి బ్బందికి పలు సూచనలు చేశా రు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్ర తి ఫిర్యాదును ఆన్ లైన్ లో, ఆఫ్ లైన్ లో నమోదు చేస్తూ బాధితులకు సత్వర పరిష్కా రాన్ని అందజేయాలని తెలి పా రు. సరిహద్దు మహారాష్ట్రతో ఉన్నందున ఎలాంటి ఆసాం ఘి క కార్యకలాపాలు నిర్వహిం చకుండా పూర్తిగా రూపుమాపే దిశగా నిరంతరం సక్రమంగా వి ధులు నిర్వహించాలని తెలిపా రు. సుప్రసిద్ధ జైనథ్ లక్ష్మీనారా యణ ఆలయాన్ని సందర్శించి స్థల పురాణాన్ని తెలుసుకున్నా రు. ఆలయాన్ని కలియ తిరిగి పరిశీలించి దైవ దర్శనం చేసు కొని ప్రత్యేక పూజా కార్యక్రమా లు నిర్వహించారు. తదుపరి ఆలయ అధికారులు జిల్లా ఎస్పీని సన్మానించి, స్వామి వా రి చిత్రపటాన్ని అందించి గౌర వించారు. అనంతరం జైనథ్ పోలీస్ స్టేషన్ లో వచ్చే పిప్పర్ వాడ టోల్ ప్లాజా ను, పెన్ గం గా వద్ద సరిహద్దును, బోరజ్ చె క్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ పరిశీ లించారు. ఈ కార్యక్రమం లో డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సీఐ డీ సాయినాథ్, ఎస్సై వి పురు షోత్తం, పి ఎస్ ఐ మధు కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



## విద్యార్థులు ఒత్తిడి లేకుండా

# ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా.. బంగారి గూడ మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ**





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 12, (ప్రజా జ్యోతి)** విద్యార్థులు ఏమాత్రం ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతా వర ణం లో పరీక్షలు వ్రాయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రా జర్షి షా సూచించారు. ఆదిలా బాద్ రూరల్ మండలం లోని బంగారిగూడ మోడల్ స్కూల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మ ధ్యాహ్నం భోజనం నాణ్యత ప్ర మాణాలు, మెనూ ప్రకారం ఈ రోజు చేస్తున్న వంట, స్టోరేజ్ , తదితర వాటిని పరిశీలించా రు. మరో వారం రోజుల్లో జరగ నున్న పదవ తరగతి పరీక్షల కు ఎలాంటి ఒత్తిడికి గురి కా కుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, విద్యార్థులు మం చిగా చదువుతున్నారని, పరీక్ష లు బాగా వ్రాస్తారని, మంచి మార్కులు సాధిస్తారని భరోసా ఇచ్చారు. ప్రతీ తరగతి గదిని పరిశీలించి పదవ తరగతి గది లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లా డుతూ ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా చదువుకోవాలని, ప్రతీ రోజూ దినచర్యలో భాగం గా ఉదయం, సాయంత్రం రి వ్యూ చేసుకోవాలనీ, ప్రత్యేక త రగతులకు హాజరై, వీక్ గా ఉ న్న సబ్జెక్టుల పై దృష్టి సారించా లని ఆన్నారు. ఏకధాటిగా చ దవకూడదని, మధ్య మధ్యలో గ్యాప్ ఇస్తూ చదవాలని ఆ న్నారు. విద్యార్థులకు ప్రతీ అం శం పై క్షుణ్ణంగా వివరిస్తూ, అర్థ మయ్యేలా బోధించి, అనంత రం విద్యార్థుల సంఖ్యకు అను గుణంగా తరగతి గదులు, ఇత ర సదుపాయాలు అందు బా టులో ఉన్నాయా లేవా ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూం ల ను సందర్శించి, బియ్యం నిల్వ లు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించా రు. వంట నూనె, పాలు, పం డ్లు, కోడిగుడ్ల నాణ్యత పరిశీ లించి, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వి ని యోగించవద్దని నిర్వాహకు లకు సూచించారు. నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బి య్యం, ఇతర ఏవైనా సరుకు లు పాఠశాలకు కేటా యించ బడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయా లని సూచించారు. పాఠశాల స ముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవా లని , మెనూ పట్టికను పరిశీ లించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిం చాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తగు జాగ్ర త్తలు తీసుకోవాలని ఆన్నారు. ప్రిన్సిపల్ రాజశేఖర్, డి ఎం అండ్ ఎచ్ ఓ నరెందర్ రాథోడ్, ఉపాధ్యాయులు, ఆర్ బి ఎస్ కె టీమ్, తదితరులు పాల్గొ న్నారు.

## ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో

# బిజెపి బీఆర్ఎస్ విఫలం

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఉనికి కాపాడుకోవడానికి మీడియా ముందు పాకలాడు తున్న బిజెపి,బిఆర్ఎస్ నేతలు**

**పది సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజా సమస్యలపై కేంద్రంను నిలదీయని జోగు రామన్న**

**బీజేపీ ఎల్పీ ఉప నేతగా ఆది లాబాద్ జిల్లాకు నిధులు తీసు కురావడంలో ఎమ్మెల్యే విఫలం**



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 12, (ప్రజా జ్యోతి)** కేంద్ర పరిధిలోని అంశాలు 10 సంవత్సరాలు అడగలేని వీరి ద్దరూ ప్రస్తుతం రాజకీయ ప బ్బం గడుపుకోవడానికి, ప్రజల ను తప్పుదారి పట్టిస్తూ మభ్య పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆదిలాబాద్ జిల్లా అభి వృద్ధి విషయంలో బిజెపి ఎంపీ లు, ఎమ్మెల్యేలు పూర్తిగా విఫ లమయ్యారని అన్నారు. కేం ద్రంలో బిజెపి ప్రభుత్వం అధి కారంలో ఉన్నా, ఆదిలాబాద్ ప్రజలకు కనీస అభివృద్ధి కూ డా చేయలేకపోయారని,బిజెపి ఎంపీ ఏం చేశారు? ...రెండు సార్లు ఎంపీగా గెలిచినప్పటికీ గిరిజన విశ్వవిద్యాలయం తర లింపును ఆపేంత శక్తి లేకపోవ డం వాళ్ల వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతోందని విమర్శించారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి భూ మి సిద్ధం చేసినా, సీసీఐ ఫ్యాక్ట రీని తుక్కు కింద అమ్మడానికి కేంద్రం ఆదేశాలిచ్చినా స్థానిక బిజెపి నేతలు పట్టించుకోవడం లేదని అన్నారు. రైల్వే ప్రాజెక్ట్ కు నిధులు మంజూరు చేయిం చడంలో బిజెపి ఎంపీ ఏమా త్రం చొరవ చూపించలేదని పే ర్కొన్నారు.బిజెపి ఎమ్మెల్యేలు ఎన్నికల్లో ఓటు అడిగే సమ యంలో అభివృద్ధి మాటలు చెబుతారని, గెలిచాక ప్రజలకు కనిపించరని పేర్కొన్నారు. రోడ్లు, విద్య, వైద్యాన్ని మెరుగు పరిచే దిశగా ఒక్క అడుగు కూ డా వేయడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టే విషయంలో పూర్తిగా వి ఫలమయ్యారని విమర్శించా రు. ఇక బిఆర్ఎస్ నేతల విష యానికొస్తే, రాష్ట్రంలో అధికా రంలో ఉన్నపుడు గిరిజన విశ్వ విద్యాలయాన్ని ములుగుకు తరలించిన తీరు వారి నిర్లక్ష్యా న్ని చూపుతోందని అన్నారు. కేసీఆర్ హయాంలో ఆదిలా బాద్ అభివృద్ధి పూర్తిగా కుం టుపడిందని, నిధులు మంజూ రు చేయించడంలో, ప్రాజెక్టుల నిర్మాణంలో బిఆర్ఎస్ నేతలు పూర్తిగా చేతులెత్తేశారని విమ ర్శించారు.మాటలు కాదు, చేత లు కావాలని, ఆదిలాబాద్ అ భివృద్ధి కోసం కాంగ్రెస్ చిత్త శు ద్ధితో ముందు కు సాగుతుంద ని, ప్రజలకు గౌరవం కలిగించేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అ న్నారు. ఈ కార్యక్రమంలో మా వల మండల అధ్యక్షుడు చం ద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, వెం కట్ రెడ్డి, తదితరులు పాల్గొ న్నారు.

# వేసవికాలం ముంచుకొస్తోంది








## వడదెబ్బ తగలకుండా జాగ్రత్త లు తీసుకోవాలి
## ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు దగ్గర ఉంచుకోవాలి
## జిల్లా కలెక్టర్ రాజర్షి షా
## ఆర్ బి ఎస్ ద్వారా
## విద్యార్థు లు కంటి పరీక్షలు చేసుకోవాలి
## బంగారు గూడ విద్యార్థులకు
## కళ్ళజోడు పంపిణీ

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 12, (ప్రజా జ్యోతి)** వేసవికాలం ముంచుకొస్తుందని పాఠశాలల్లో విద్యార్థులు అప్ర మత్తంగా ఉండాలని,వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలని,ఓఆర్ఎస్ ప్యాకెట్లను విద్యార్థులకు అం దుబాటులో ఉంచాలని అది లాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.అదిలాబాద్ రూరల్ బంగారిగూడ ఆదర్శ పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ము ఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థు లకు కళ్లద్దాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆర్ బి ఎస్ కె ద్వారా ప్రతీ స్కూల్స్, హాస్టల్ విద్యార్థులకు గతవారం నుండి నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలలో భాగంగా జిల్లాలో 1780 మంది నీ గుర్తిం చడం జరిగిందనీ, బంగారి గూ డ మోడల్ పాఠశాలలో 18 మందికి దృష్టి లోపం ఉందని గుర్తించి కళ్లద్దాలు అందజేయ డం జరిగిందనీ అన్నారు.కంటి సమస్యలు రాకుండా ప్రతీ ఒ క్కరూ ఆహార నియమాలు పా టించాలని, ఆర్ బి ఎస్ కె ద్వా రా కంటి సమస్యలు ఉన్న వా రు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ప్రతీ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేసవిలో వడదెబ్బ తగల కుం డా జాగ్రత్తలు తీసుకోవాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబా టులో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధి కారి నరేందర్, ఆర్ బి ఎస్ కె శ్రీ నివాస్, డాక్టర్ సర్వరాజ్, నరేం దర్, ప్రిన్సిపల్ రాజశేఖర్, ఉ పాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణకు
# చట్టబద్ధత కల్పించాలి

**బోథ్, మార్చి 12 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాలతో బుధవారం ఎస్సివర్గీకరణను సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి శాస్త్రీయ బద్దంగా అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రిలే నిరసన దీక్షలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కుడాల స్వామి మాదిగ, జిల్లా నాయ కులు కారం రవి, మండల కన్వీనర్ అయిన్ల మహేష్, బిక్క రమ ణయ్య, అన్నేపాగా అశోక్, సదాశివ్, అడ్డిగా ఆశన్న, వికలాంగుల నాయకులు, మ మహిబూబ్, పాయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిల ఎన్నిక



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 12మార్చ్** బజార్ హత్నూర్ భవన నిర్మాణ కార్మికుల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహాసభలు ఆదిలాబాద్ లోని భజరంగ్ ఫంక్షన్ హాల్ లో గత రెండు రోజులుగా జరిగాయి. ఈ సభలలో రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు రమేష్, ఉపాధ్యక్షులు జాడీ పోచం, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మి నారాయణ లు, ఎస్ విలాస్ ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి లు ముఖ్య అతిథులుగాహాజరుఅయ్యారు. అనంతరం వీరి సమక్షంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులుగా బజార్ హత్నూర్ మండల కేంద్రం కు చెందిన కీర్తి వెంకట రమణను, ఆదిలాబాద్ జిల్లా కేంద్రం కు చెందిన గాజంగుల రాజును జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి గా నూతనంగా ఎన్నుకొని ప్రకటన చేశారు,ఈ కార్యక్రమంలో బజార్హత్నూర్ కేంద్రం నుండి ప్రధాన కార్యదర్శులు భవన నిర్మాణ కార్మికులు మేస్త్రీలు పాల్గొన్నారు

# పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవ



మొదటి పేజీ తరువాయి...

గ్రామీణ ఆదివాసీ ప్రాంత వాసులకు మెరుగైన వైద్య సదుపాయం చాలా సుదూరం గా ఉన్నందున , పేదవారికి వైద్యం అందుబాటులోకి తేవాలని ఉద్దేశంతోనే ప్రతిమ హాస్పిటల్ వారి సహకారంతో ఈరోజు ఒక గొప్ప కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉంటే ఆ ప్రాంత ప్రజలు అభివృద్ధివైపు అడుగులు వేస్తారని, మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించామని అన్నారు. పాఠశాల విద్యార్థులు యువత ప్రభుత్వ హాస్టల్స్ ను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు లోనూ కాకుండా ఉన్నతంగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు గంజాయి సాగు చేయవద్దని, గంజాయి పంట పండించడం, రవాణా చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాయ మాటలు విని మోసపోవద్దని, అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వ్యక్తులు తారాస పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా డయల్ 100 కు కాల్ చేసి తెలపాలి అని అన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పేదల వద్దకే వైద్యం అనే అంశంతో జైనూర్ లో వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలతో మమేకమై సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్తామని , ఏ సమస్య ఉన్న పోలీసులకు తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ మెడికల్ క్యాంపు లో ప్రతిమ హాస్పిటల్ కరీంనగర్ చెందిన డాక్టర్ కౌశిక్, డా. గీత రెడ్డి, డా.అవినాష్ కుమార్ , డా.విశ్వంత్ , డా.శ్రావణ్ కుమార్, డా. రవీనా, డా. రోషన్ రాజ్ లు పాల్గొని 300 మందిని పరీక్షించి, ఈసీజీ, 2 డి ఇకో ,అల్ట్రా సౌండ్ స్కానింగ్ మొదలగు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, జైనూర్ సీఐ రమేష్, పిఏసిఎస్ చైర్మన్ అను పటేల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఎస్ఐ లు గంగన్న, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.